క్లుప్తంగా

శ్రావణమాస పూజలు



వైరా : కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు

వైరా: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వైరా పాత బస్టాండ్‌లోని శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరికీ వ్రత సామగ్రిని ఆలయ కమిటీ నిర్వాహకులు అందజేశారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..

మధిర : మధిరలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండాలి



హిమామ్‌నగర్‌లో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

ఏన్కూరు : సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆయుర్వేద వైద్యుడు శంకర్ అన్నారు. మండలంలోని హిమామ్‌నగర్‌లో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరం, షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం వైద్యుడు శంకర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది అరుణ, శైలజ పాల్గొన్నారు.

ఖాకీ చొక్కాలు పంపిణీ

ఏన్కూరు : మండలంలోని తిమ్మారావుపేటలో ఆటో డ్రైవర్లకు నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాకీ చొక్కాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరెం సుహాసిని, బీఆర్ఎస్ నాయకులు భూక్య లాలు, బాలాజీ నాయక్, కొండపల్లి వీరబ్రహ్మం, జనార్దన్, గోపినాథ్ పాల్గొన్నారు.

నేత్రదానం చేయాలి



నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి వైవీ రావు

మధిర : ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని మధిర అగ్నిమాపక అధికారి వైవీ రావు అన్నారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా అగ్నిమాపక సిబ్బందికి శుక్రవారం నేత్రాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరణానంతరం తమ నేత్రాలను దానం చేస్తే చూపులేని వారికి కంటి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్ బండి కృష్ణప్రసాద్, సిబ్బంది శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మధిర : ఎన్నికల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మల్లాది హనుమంతురావు అన్నారు. టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం టీడీపీ నాయకులు మధిర తహసీల్ ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వంటి హామీల అమలులో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్‌బాబు, ఐటీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, నాయకులు రామనాథం, కోటేశ్వరరావు, నాగభూషణం, ఆశీర్వాదం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం కేంద్రం ప్రారంభం

బోనకల్ : బోనకల్ మండల కేంద్రంలో బిల్లా విశ్వనాథం కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచీ మనీ స్పాట్ ఏటీఎంను వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రజలకు విద్య, వైద్య, ఇతర సౌకర్యాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విశ్వనాథం, సీఐటీయూ మండల కార్యదర్శి వీరబాబు, నాయకులు వెంకటేశ్వర్లు, వీరయ్య, ఖాదర్‌బాబు, శ్రీను, వత్సవాయి టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్, వడ్లమూడి రాంబాబు, ఏటీఎం నిర్వాహకులు కట్టా కిరణ్, సాయి మణికంఠ, గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నో బ్యాగ్ డే!

- ప్రతీ నెల నాలుగో శనివారం అమలు
- 28 రకాల కృత్యాలతో బోధన
- ఇండోర్, ఔట్‌డోర్ ప్రోగ్రాం
- కచ్చితంగా అమలు చేయాలని ఆదేశం



సింగరాయపాలెం ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు (ఫైల్)

కొణిజర్ల: విద్యార్థులకు పుస్తకాల భారాన్ని, ఒత్తిడిని తగ్గించడానికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నో బ్యాగ్ డే ను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన అందించేందుకు ఈ విద్యాసంవత్సరం నుంచి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నాలుగో శనివారం పాఠశాలల్లో నిర్వహించే నో బ్యాగ్ డే రోజున పలు కార్యక్రమాలను పిల్లల తోటి చేయిస్తారు.

28 రకాల కార్యకలాపాలు..

ఇక నో బ్యాక్ డే రోజున విద్యార్థులు చేపట్టవలసిన కార్యకలాపాల విషయానికి వస్తే మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు వంటి ప్రదేశాలు, గ్రామ పంచాయతీలు వంటి కార్యాలయాలను సందర్శించడం చేయనున్నారు. సైన్స్ ప్రయోగాలు, డూడ్లింగ్, మోడల్ ఎలక్షన్స్, మోడల్ అసెంబ్లీ వంటి ఇండోర్ కార్యకలాపాలు, అంతే కాకుండా పాఠశాలలోనే వివిధ విషయాలను నేర్చుకోవడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. దీని ప్రకారం.. ప్రైమరీ విభాగంలో షోటైం, ఫన్‌సెషన్, క్రియేటివ్ సర్కిల్ అనే మూడు సెషన్లు ఉన్నాయి. 1, 2వ తరగతి చదివే విద్యార్థులకు ఫ్యామిలీ గురించి మాట్లాడాల్సి ఉంటుంది. కుటుంబ సభ్యులలో ఒకరిగా నటించడం వంటి టాస్క్ ఉంటుంది. దీంతో పిల్లలో ఉన్న భయం పోయి కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి.

3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు..

మూడు నుంచి 5 తరగతుల చదివే విద్యార్థులకు కార్యాచరణ ఆధారిత అభ్యాసనంలో భాగంగా జీవనోపాధిపై ఒక థీమ్‌ను అభివృద్ధి చేశారు. వృత్తిలో ఉపయోగించే పనిముట్లు గీయడం నచ్చిన వృత్తిపై మాట్లాడటం ఆ పనిని చేయడం పై అసైన్‌మెంట్ ఇవ్వనున్నారు.

సెకండరీ స్థాయిలో..

సెకండరీ స్థాయిలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు కుటుంబ బడ్జెట్ సర్వే, పోస్టాఫీస్, నిర్మాణ స్థలాలు, రేషన్ షాపుల సందర్శన, ఫీల్డు విజిట్‌లు, మోడల్ అసెంబ్లీ, మోడల్ ఎలక్షన్, ఔట్‌డోర్, ఇండోర్ కార్యకలాపాలు నిర్వహించనున్నారు. అంతే కాకుండా.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, కేరీర్ గైడెన్స్ తదితర అవకాశాలను పరిచయం చేయనున్నారు. పాఠశాలలు ఆరంభమై మూడు నెలలు అయింది. దీంతో ప్రతి నాలుగో శనివారం నో బ్యాగ్ డేను నిర్వహించడానికి అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

అమలు చేయిస్తున్నాం..



ప్రతి పాఠశాలలో నో బ్యాగ్ డేను అమలు చేయిస్తున్నాం. ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో సిలబస్ పూర్తి కాలేదని తరగతులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ నెల నుంచి ఖచ్చితంగా ప్రతి పాఠశాలలో నో బ్యాగ్ డే తో పాటు ఆయా రోజులలో నిర్వహించాల్సిన 28 ప్రక్రియలు నిర్వహించడానికి ఖచ్చితంగా ఏర్పాట్లు చేస్తాం.

– మోదుగు శ్యాంసన్, ఎంఈఓ, కొణిజర్ల

మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఐసీయూ వార్డును ప్రారంభిస్తున్న ఖమ్మం కమిషనర్ ఆదర్శ్‌సురభి

కొణిజర్ల: గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్రేస్ జనరల్ ఆస్పత్రి ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి (ఐఏఎస్) అన్నారు. శుక్రవారం మండలంలోని తనికెళ్లలో ఏర్పాటు చేసిన గ్రేస్ జనరల్ ఆస్పత్రిలో 10 బెడ్‌ల ఐసీయూ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వితరణతో ఈ ఐసీయూ వార్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రేస్ నిర్వాహకులను అభినందించారు. గ్రేస్ విద్యాసంస్థల ఛైర్మన్ బిషప్ ఎంఎం జాకబ్ మాట్లాడుతూ.. తనికెళ్లతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయం అందించడానికి జనరల్ ఆస్పత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తనికెళ్ల నందు పారా మెడికల్ కోర్సులు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్కువ ఫీజుతో చదువుకునే అవకాశంతో పాటు ఉపాధి కూడా కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు చేవూరి లక్ష్మీనరసింహారావు, కాజా రమేష్, మనీషా, పద్మజా రమణి, ముత్యపు వంశీ తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి పాఠశాలల క్రీడాపోటీలు

ఏన్కూరు: ఈ నెల 13 నుంచి 14 వరకు పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ క్రీడాపోటీలు స్థానిక గురుకుల విద్యాలయంలో నిర్వహిచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీడీ చిన్నబాబు, పీఈటీలు శోభన్, శ్రీరాములు, రమేష్, సుమన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన

కారేపల్లి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కారేపల్లిలో పర్యటించారు. కారేపల్లికి చెందిన ఇమ్మడి సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించాడు. ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి.. అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు తిరుపతిరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీను, సింగరేణి సర్పంచ్ స్రవంతి, మాధారం సర్పంచ్ నరేష్, షేక్ మజీద్ పాషా, సైదులు, హేమ్లానాయక్, ఉపేందర్, సీతారాములు, వెంకన్న, సురేందర్ మనియార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యం సేవలు చిరస్మరణీయం

కొణిజర్ల: మండలంలో పాత ఖమ్మం తాలూకాలో సీపీఐ అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ నాయకుడు పసుమర్తి సూర్యం సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు యర్రా బాబు అన్నారు. శుక్రవారం సూర్యం 8వ వర్ధంతి సభ తనికెళ్ల సీపీఐ కార్యాలయంలో కొణపర్తి విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్‌గా, గ్రెయిన్ బ్యాంక్ అధ్యక్షుడిగా గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పీవీరావు, సీతారామయ్య, మల్లికార్జున్, గోపాలరావు, సత్యనారాయణ, వీరయ్య, అంజయ్య, నాగరాజు, ఆదిలక్ష్మి, డాక్టర్ శ్రీను, సూర్యం కుమారులు శంకర్, సత్యం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి

కారేపల్లి: మండలంలోని ఉమ్మడి పేరుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, సూర్యతండా గ్రామానికి చెందిన దారావత్ ఈరి భర్త దారావత్ చిన్నా నాయక్ (52) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎంపీటీసీ పార్వతిలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి మృతుని కుమారుడు గౌతమ్‌కు ఫోన్‌లో పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ శాంతిహచ్చు, పద్మావతి, వీరన్న, సంతగుడి చైర్మన్ ఐలయ్య, దేవ్లా నాయక్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు మంగీలాల్, మాధారం సర్పంచ్ నరేష్, నాగేశ్వరరావు, తిరుపతిరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల నిర్ణయానికి కట్టుబడి ఉంటాం



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఏన్కూరు : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మండలంలోని తుమ్మల వర్గీయులు తెలిపారు. శుక్రవారం స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో సమావేశంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తుమ్మల జిల్లా అభివృద్ధితోపాటుగా ఏన్కూరు మండల అభివృద్ధికి కృషి చేశారన్నారు. మేమంతా ఆయన బాటలోనే నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, దుదియా, సాయిలు నాగయ్య, లెనిన్, యంద్రాతి శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న దేవసహాయం

కల్లూరు: నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డి నేటర్‌గా రిటైర్డ్ ఉపాధ్యాయుడు గంగవరపు శామ్యూల్ దేవసహాయం నియమితులయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో నేషనల్ ఫౌండర్ శ్యాంపాల్, మేడం బ్యూలా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్, ఖమ్మం జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షుడు గుర్రాల సత్యానందంలు జీఎస్ దేవసహాయానికి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవసహాయం కల్లూరులో విలేకరులతో మాట్లాడారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వేణుశ్రీని అభినందించిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి : ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభినందించాడు. టేకులపల్లి గ్రామానికి చెందిన నరసింహారావు కుమార్తె వేణుశ్రీ ఎంబీబీఎస్‌లో ఖమ్మంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించడంతో ఆమెను ఎమ్మెల్యే అభినందించి.. ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కనగాల సురేష్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వేణుశ్రీ తల్లి దండ్రులు ఉన్నారు.

నూతనకల్‌లో పర్యటన..

తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామంలో శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, నారపోగు జమలమ్మ, యేసుపాదం, అప్పారావు పాల్గొన్నారు.

తల్లాడ సొసైటీ వైస్ చైర్మన్‌గా నరసింహారావు



నరసింహారావుకు నియామకపత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి కిషోర్

తల్లాడ: తల్లాడ సొసైటీ నూతన వైస్ చైర్మన్‌గా కటికి నరసింహారావును శుక్రవారం ఎన్నుకున్నారు. తల్లాడ సొసైటీ ఎన్నికల సమయంలో ఒప్పందం ప్రకారం రేగళ్ల సత్యం రెండున్నర సంవత్సరాలు పూర్తి చేశాడు. దీంతో ఆయన రాజీనామా సమర్పించారు. మిగిలిన గడువు పూర్తి చేసేందుకు నరసింహారావుకు అవకాశమివ్వడంతో.. ఆయన నామినేషన్ వేశారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డైరెక్టర్లు బలపర్చడంతో నరసింహారావు ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి కిషోర్ ప్రకటించారు.

పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి



రైతు సంఘం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కొణిజర్ల: పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అమలు చేయాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకయ్య పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని కాపడటానికి వ్యవసాయ సమగ్ర చట్టం తీసుకు రావాలన్నారు. రైతులకు సబ్సీడీపై వ్యవసాయ పనిముట్లు, 55 ఏళ్ల నిండిన రైతులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, తండు సోమయ్య, తోటపల్లి సీతారాములు, వెంకయ్య, మండల నాయకులు గోపయ్య, భాస్కర్, వీరేష్, వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలి



మధిర : ఐసీడీఎస్ సీడీపీఓ శారద శాంతికి సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

మధిర/కల్లూరు: అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ నాయకులు చావా పద్మ, అన్నం వరలక్ష్మీలు తెలిపారు. సమస్యలు పరిష్కారం కోరుతూ.. ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ శారద శాంతికి శుక్రవారం వినతిపత్రం అందించారు. అదేవిధంగా కల్లూరులోని ప్రాజెక్ట్ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. మళ్లీ 4న తహసీల్‌లో సమ్మె నోటీస్ అందిచేస్తామని.. స్పందించకపోతే 11 నుంచి ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు వడ్రాణపు మధు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాణిశ్రీ, శ్రీదేవి, నాగమణి, ప్రభావతి, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి భయం పట్టుకుంది..



మాట్లాడుతున్న సంభాని చంద్రశేఖర్

తల్లాడ: కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తల్లాడ జీఎస్ఆర్ గార్డెన్‌లో.. కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన మండలస్థాయి భూత్ ఏజెంట్ సమావేశంలో సంభాని మాట్లాడారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి భూత్ ఏజంట్ల పాత్ర కీలకమని, ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ఓటర్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గడ గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యచరణ, రైతు డిక్లరేషన్, దళిత, గిరిజన డిక్లరేషన్, మహిళలు, నిరుద్యోగుల కోసం అమలు చేయు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ యువజన కాంగ్రెస్ పరిశీలకుడు శ్రీనివాస్, సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, గోళ్ల అప్పారావు, కాపా అప్పయ్య, రామారావు, దీవెల క్రిష్ణయ్య, కొండూరి కిరణ్, కె.సాల్మన్‌రాజు, కె.చంద్రశేఖర్‌రెడ్డి, పెద్దబోయిన దుర్గాప్రసాద్, తోట జనార్దన్, అలావత్ వెంకటేశ్వర్లు, చిత్తలూరి రమేష్, టి.వెంకటేశ్వర్లు, గోగుల రాఘవ, రవీంద్ర, కేవీ నాయుడు, కటికి కిరణ్, చలపతిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు



కల్లూరురూరల్ : బాలింతలకు పోషకాహారం అందిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తల్లాడ/కల్లూరురూరల్ : మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పోషకాహార వారోత్సవాలను శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హాబిబున్నీసా ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా కల్లూరులోని ఎర్రబోయినపల్లిలో.. ఈ వారోత్సవాలను సర్పంచ్ పద్మ, ఏసీడీపీఓ రత్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, పిల్లలు మంచి పోష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వయసుకు తగ్గట్లుగా ఎత్తు, బరువు ఉండాలన్నారు. పోషకాహారం తీసుకోకపోయినట్లయితే రక్తహీనత, బలహీనత లాంటి ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమాలల్లో అంగన్‌వాడీ టీచర్ రోహిణి, వర్కర్ సత్యావతి, కల్లూరులోని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్ఎం ఉమా, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, యశోద, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ



చిన్నారితో మంటలు ఆర్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మధిర: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని మధిర ఫైర్ ఆఫీసర్ యర్రగుంట వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు, పెద్దపెద్ద భవనాల్లో మంటలు చెలరేగినప్పుడు ఎలా అదుపుచేయాలో.. డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది అనంత రామిరెడ్డి, చెన్నారావు, మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీవి సాయి కృష్ణమాచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జవహర్‌నగర్‌లో జీఓ నంబర్ 58కు వచ్చిన దరఖాస్తులను శుక్రవారం కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 125 గజాల్లోపు ఉన్న ఇంటి స్థలంలో ఇల్లు ఉన్న వారికి జీఓ నంబర్ 58 ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తుందని.. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఆర్ఐ నరేష్, సాయివర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో ఎంపికకు పరీక్షలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌సీసీ ప్రవేశాలకై పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్, ఎస్ఎం సుబెదార్ మేజర్, లలిత్‌సింగ్, ప్రిన్సిపాల్ పానెం రామచంద్రరావు పర్యవేక్షణలో విద్యార్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్‌టేకర్ కె.మధు, సుబేదార్ నిరంజన్ చౌహాన్, హవల్‌దార్ సాగర్, ఇలయరాజా, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ సాగర్




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వైరా సీఐ సాగర్

చింతకాని : మండలంలోని చినమండవ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను వైరా సీఐ ఎల్.సాగర్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలతోపాటుగా దివ్యాంగుల కోసం వినియోగించే ర్యాంప్‌లను పరిశీలించారు. అనంతరం మున్నేరును పరిశీలించి అనుమతి లేకుండా మున్నేరు నుంచి ఇసుకను అక్రమ రవాణా చేస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.


సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల్లో భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో.. ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ.. తహసీల్దార్లకు వినతులు అందించారు. సీపీఎస్ వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, ఓపీఎస్ పునరుద్ధరించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా : నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



మధిర : నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న పీఆర్‌టీయూ నాయకులు



వేంసూరు: తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



పెనుబల్లిలో..